క్లుప్తంగా

కొనసాగుతున్న ఉత్సవాలు



గాయత్రీదేవి అలంకరణలో అమ్మవారు

మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు మూడో రోజు శ్రీగాయత్రిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్‌గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయంలో మహేశ్వరం గ్రామానికి చెందిన మంచుకొండ శోభరాణి–రమేష్ దంపతులు గాయత్రీ దేవి హోమం జరిపించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, మహేశ్వరం సర్పంచ్ ప్రియాంక, ఎంపీటీసీ సభ్యుడు సుదర్శన్ యాదవ్, డైరెక్టర్లు చంద్రయ్య, యాదమ్మ, రవీందర్, బాల్‌రాజ్, వెంకటేష్, మహేందర్, ఆలయ మాజీ చైర్మన్లు నవీన్, కుమార్, మాజీ ఉప సర్పంచ్‌లు రాములు, శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ వీరేశం, రాజు, జగదీష్, చెన్నాబస్వ, రవికాంత్, సాయి భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

తుక్కుగూడ: విజయదశమి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడవ రోజు అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఉదయం నుండే క్యూలో ఉన్నారు. భక్తులకు అన్నదానం చేశారు. బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, బడంగ్‌పేట మేయర్ చిగిరింత పారిజాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీజేపీదే అధికారం

పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల

యాచారం: తెలంగాణలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలు నమ్మడం లేదని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. యాచారం మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు 30 మంది బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఈటల ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ... రాష్ట్రంలో బీజేపీకి సైలెంట్ ఓటు బ్యాంకు పెరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ ఓట్లు, సీట్ల కోసమే సాధ్యం కాని హామీలిస్తూ ప్రజలను మోసం చేయాలని చూస్తారని మండిపడ్డారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పోరాటాలు చేస్తున్నా పట్టింపులేదని అన్నారు. ఓటు అనే ఆయుధంతో బీఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా, రాష్ట్ర సీనియర్ నాయకుడు ప్రతాప్, బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, నాయకులు కృష్ణ, రాజు, హరికిషన్, నితిన్‌గౌడ్, జగదీశ్వర్, కుమార్ యాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రౌడీయిజం చేస్తే ఉక్కుపాదంతో అణచివేస్తాం

దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య

చాంద్రాయణగుట్ట: రౌడీయిజం చేస్తే ఉక్కుపాదంతో అణచివేస్తామని దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య హెచ్చరించారు. ఛత్రినాక డివిజన్‌లోని ఛత్రినాక, శాలిబండ, మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్లకు చెందిన దాదాపు 100 మంది రౌడీషీటర్లకు మంగళవారం ఆయన అదనపు డీసీపీ షేక్ జహంగీర్‌తో కలిసి కౌన్సెలింగ్ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. రౌడీషీటర్లు పనిచేసే ప్రాంతాల వద్ద కూడా నిఘా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రినాక డివిజన్ ఏసీపీ జి.రమేష్, ఇన్‌స్పెక్టర్లు భోజ్యానాయక్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి రాజకీయ ఐక్యవేదిక ఏర్పాటు

ఆమనగల్లు: హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో మంగళవారం కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు కలిసి కల్వకుర్తి రాజకీయ ఐక్య వేదికను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. కల్వకుర్తి అభివృద్ధి కోసం ఎమ్మెల్యేను కల్వకుర్తి రాజకీయ ఐక్యవేదిక తరపున పోటీలో ఉంచాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సుద్దపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లుగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారాయణ, సామాజిక వేత్త నర్సింహగౌడ్, నాయకులు తిరుపతయ్య, తిరుమలేశ్, పద్మనాభం, శ్రీనివాస్, విజయ్‌కుమార్‌గౌడ్, నర్సింహ, నరేందర్, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణయ్య, పెద్దయ్యయాదవ్, అంజయ్యగౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టరూ..

- కొత్తగూడ రహదారిపై పగిలిన స్లాబ్‌లు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



కొత్తగూడ విద్యామయి కళాశాల వెళ్లే రోడ్డులో ధ్వంసమైన డ్రైనేజీ స్లాబు

కందుకూరు: జాతీయ రహదారి పక్కన వర్షపు నీటి కోసం నిర్మించిన డ్రైనేజీపై ఏర్పాటు చేసిన స్లాబ్‌లు పగిలి పక్కకు జరగడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. సమస్య ఏర్పడి నెలలు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కొత్తగూడ చౌరస్తా వద్ద...

శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారిపై కొత్తగూడ చౌరస్తా వద్ద విద్యామయి కళాశాల పక్కనే వర్షపునీటి కోసం నిర్మించిన డ్రైనేజీపై రహదారి నిర్మించే సమయంలో స్లాబ్‌లు ఏర్పాటు చేశారు. కాగా ఆ స్లాబ్‌ల పైనుంచే అటువైపు కాలనీతో పాటు వ్యవసాయ పొలాలకు వెళ్లాలి. కొన్నినెలల క్రితం ట్రాక్టర్లు, భారీ వాహనాలు వెళ్లే క్రమంలో ఆ స్లాబ్‌లు ధ్వంసమయ్యాయి. దీంతో స్థానికులే తాత్కాలికంగా రాకపోకలకు కొనసాగేలా స్లాబ్‌లు పోయించి ఏర్పాటు చేసుకున్నారు. అయినా డ్రైనేజీపై అక్కడ ఏర్పాటు చేసిన స్లాబ్ మళ్లీ దెబ్బతింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

మరమ్మతులు చేయిస్తాం

కొత్తగూడ చౌరస్తా సమీపంలోని విద్యామయి జూనియర్ కళాశాల పక్కన డ్రైనేజీపై ఏర్పాటు చేసిన స్లాబ్ పగిలిపోయిన విషయం మా దృష్టికి వచ్చింది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. మరమ్మతులు చేయిస్తాం.

– గంగాధర్, ఇంజనీర్, ఎన్‌హెచ్ఏఐ



పురుషోత్తంను సన్మానించిన ఎస్‌పీఐ నాయకులు

సామాన్యుల గొంతుకనై పోరాడుతా

- ఎస్‌పీఐ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పురుషోత్తం

బడంగ్‌పేట్: సామన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త రాజకీయ సంస్కృతిని నెలకొల్పేందుకు సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాను స్థాపించినట్లు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బొద్రమోని పురుషోత్తం తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని దేశోద్ధారక భవన్‌లో పురుషోత్తం 'సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా'ను ప్రకటించారు. దాదాపు 33 జిల్లాల నుంచి హాజరైన ప్రజా ప్రతినిధులు రాష్ట్ర అధ్యక్షుడిగా పురుషోత్తంను(బడంగ్‌పేట కార్పొరేషన్ కుర్మల్‌గూడకు చెందిన వారు) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజేష్ సభకు అధ్యక్షత వహించగా ఝాన్సీ వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ.. 1934లో జయప్రకాష్ నారాయణ్ సోషలిస్ట్ పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. తెలంగాణలో రాష్ట్ర కమిటీ ఇప్పటిదాక ఏర్పాటు చేయలేదని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ గుర్తింపుతో జాతీయ రాజకీయ పార్టీగా కొనసాగుతుందని తెలిపారు. సోషలిస్ట్ భావాలు కలిగిన సమూహాలు కలిసి ఇందులో పనిచేస్తామని వెల్లడించారు. పార్టీని మూలస్థాయి నుంచి బలోపేతం చేస్తామన్నారు. రైతులకు న్యాయం, భూమి, అటవీ వనరులపై ఆదివాసీలకు సార్వభౌమత్వం, జాతీయ వేతన విధానం, జాతీయ ఆహార భద్రత, సమగ్ర సామాజిక భద్రత కోసం పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బలమైన నాయకులు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌పీఐ నేతలు సుజాత, ఆడమ్, నర్సింహ, రామస్వామి, వెంకట్‌స్వామి, సురేష్ పటేల్, సంధ్యారాణి, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న వెంకటరమణ, నిర్వాహకులు

బడంగ్‌పేట్: బడంగ్‌పేట్ కార్పొరేషన్ నాదర్‌గుల్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో మూడు రోజులుగా కొనసాగుతున్న ఇంటర్ స్కూల్ వాలీబాల్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. 155కు పైగా పాఠశాలల నుంచి 2500 మంది క్రీడాకారులు ఇందులో పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి టీఎస్ ఆర్టీసీ స్పోర్ట్స్ అధికారి, అంతర్జాతీయ క్రీడాకారుడు వెంకటరమణ హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర వికాసానికి జట్టు కృషి, పట్టుదల నాయకత్వ విలువలను పెంపొందించడంలో క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు. ఉత్తమ క్రీడాకారులను సత్కరించారు. బాలుర విభాగంలో హిల్ స్కూల్ గోల్డ్ మొదటి స్థానంలో నిలవగా, నెల్లూరులోని అక్షర విద్యాలయం, కడ్తాలకు చెందిన బటర్‌ఫ్లై రెండో స్థానంలో నిలిచాయి. బాలికల విభాగంలో సెయింట్ జాన్స్ స్కూల్, మొదటి స్థానంలో నిలవగా, హైదరాబాద్‌లోని డీఏవీ స్కూల్, కొల్లూరులోని సమిష్టి ఇంటర్నేషనల్ స్కూల్ వరంగల్ పబ్లిక్ స్కూల్‌లు విజేతలుగా నిలిచాయి. కార్యక్రమంలో నాదర్‌గుల్ డీపీఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి తురగ, ఫిజికల్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల మద్దతు మాకే ఉంది

- మంత్రి సబితారెడ్డి
- ఆర్‌కేపురం సమావేశంలో బీఆర్‌ఎస్ నేతలకు దిశానిర్దేశం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: తెలంగాణలో ప్రజలందరికీ మంచి జరగాలంటే మరోసారి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించుకుని కేసీఆర్‌ను సీఎం చేసుకుందామని మంత్రి సబితారెడ్డి అన్నారు. మంగళవారం ఆర్‌కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలో బీఆర్‌ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్‌శర్మ ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సబితారెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఎల్‌బీనగర్ ప్రాంతం ఎలాఉండేదో.. ఇపుడు ఎలా మారిందో చూడాలన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో మెడికల్ కళాశాల, కొత్తపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, పెద్దఎత్తున జూనియర్, డిగ్రీ, లాకళాశాలల ఏర్పాటు, 20 బస్తీ దవాఖానాలు రూ. 14 కోట్లతో కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. బంజారాల పేరు మీద ఉన్న బంజారాహిల్స్‌లో వారికి ఆత్మగౌరవ భవనం నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో 5వేల డబుల్ బెడ్‌రూమ్‌లు కడితే అందులో 1500 డబుల్ బెడ్‌రూమ్‌లు సరూర్‌నగర్, ఆర్‌కేపురం డివిజన్ల పేదలకు దక్కాయని, మరో 500 స్థానిక కోటా కింద వచ్చాయన్నారు. మిగతా 3 వేలు పక్కా నియోజకవర్గ ప్రజలకు డ్రా ద్వారా కేటాయిస్తే ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా బీజేపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ.. కార్యకర్తలు చెడును చెవుల్లో, మంచిని మైకుల్లో చెప్పుకోవాలన్నారు. గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ పార్టీ అధ్యక్షుడు నగేష్, నాయకులు రాంనర్సింహగౌడ్, సీనియర్ నాయకులు సాజిద్, దుబ్బక శేఖర్, కొండల్ రెడ్డి, సునీత రెడ్డి , మీనా, పద్మారెడ్డి, శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, యుగేందర్ శర్మ, వెంకటేష్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సబితారెడ్డిని మరోసారి గెలిపిద్దాం



కార్యకర్తలతో సమావేశమైన జెడ్పీటీసీ జంగారెడ్డి

- జెడ్పీటీసీ జంగారెడ్డి

కందుకూరు: సబితారెడ్డి విజయమే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్, రైతుబంధు మండల అధ్యక్షుడు కృష్ణరాంభూపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని దాసర్లపల్లి, మాదాపూర్ గ్రామాల్లో మంత్రి సబితారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. అందరం కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలో సబితారెడ్డికి అత్యధిక మెజార్టీ ఇద్దామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహేశ్‌గౌడ్, సర్పంచ్‌లు పి.బాలమణిఅశోక్, సాయిలు, ఎంపీటీసీలు ఇందిరాదేవేందర్, రాజశేఖర్‌రెడ్డి, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, డైరెక్టర్ దేవీలాల్, మాజీ ఎంపీటీసీ బాల్‌రాజు, బాల్‌రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కార్తీక్, సోషల్ మీడియా కన్వీనర్ దీక్షిత్‌రెడ్డి, గణేష్, నర్సింహ, శ్రీశైలం, విష్ణు, కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మీర్‌ఖాన్‌పేటలో...

మీర్‌ఖాన్‌పేటలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు చిర్ర సాయిలు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. మరోసారి సబితారెడ్డి విజయం సాధించేలా అందరూ కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జ్యోతిచంద్రశేఖర్‌గుప్తా, ఎంపీటీసీ రాములు, శ్రీకాంత్‌రెడ్డి, సత్తయ్య, నర్సింహ, వెంకటయ్య, ఆలీ, వెంకటేష్, రవీందర్, హనుమత్‌యాదవ్, కృష్ణారెడ్డి, దర్శన్ రెడ్డి, హనుమంత్‌రెడ్డి, చంద్రశేఖర్, నర్సింహ, రాఘవేందర్, వెంకటేష్, శ్రీనివాస్, మహేందర్, పాండుయాదవ్, మహేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

జైపాల్‌యాదవ్‌ను గెలుపించుకుందాం

- మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్

తలకొండపల్లి: మరోమారు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలుపించాలని మిషన్ భగీరథ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ప్రజలను కోరారు. మండల పరిధిలోని రాంపూర్‌లో మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలిచిందన్నారు. కేసీఆర్ గెలుస్తనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. గత మూడు పర్యాయాలు జైపాల్‌యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచి కల్వకుర్తి నియోజకవర్గానికి అధిక నిధులు మంజూర్ చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. మరోసారి జైపాల్‌యాదవ్ గెలిస్తే మంత్రి అయ్యే అవకాశముందన్నారు. కార్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్‌ను గెలుపించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నిర్మల, రైతు బంధు మండలకోఆర్డినేటర్ నర్సింహ, ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ రాఘవేందర్, కృష్ణ, శ్రీశైలంగౌడ్, మాజీ జెడ్పీటీసీ నర్సింహ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం



స్వామివారి కల్యాణోత్సవంలోని ఓ ఘట్టం

పహాడీషరీఫ్: మామిడిపల్లి బాలాజీ వేంకటేశ్వర స్వామి కల్యాణం మంగళవారం కనులపండువగా కొనసాగింది. ఉదయం బాలభోగము, హవనము, బలిహరణం అనంతరం ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. ఈ ఉత్సవాల్లో మామిడిపల్లి, పహాడీషరీఫ్, జల్‌పల్లి, శ్రీరాంకాలనీ, కాటేదాన్, శంషాబాద్, మైలార్‌దేవ్‌పల్లి తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. పూజల అనంతరం అన్నప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం 5గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాలను మామిడిపల్లి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్ వాల్మీకి, 11, 12 డివిజన్ల కార్పొరేటర్లు శివకుమార్, పవన్‌కుమార్ యాదవ్, ఈట మురళీ కృష్ణ, బీఆర్‌ఎస్ నేత నరేందర్‌గౌడ్, పాలకమండలి సభ్యులు పద్మ శంకర్‌గౌడ్, కృష్ణసాయి, సద్ది సహదేవ్, అశోక్, దాతలు దామోదర్ సచిన్‌సోని, వాసుదేవారెడ్డి, స్థానిక నాయకులు రఘువీర్ రెడ్డి, శ్రీనురెడ్డి, నందీశ్వర్, సుమన్‌గౌడ్, భాస్కర్ రెడ్డి, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవమూర్తులు

అందరి కృషితోనే ఆదాయాభివృద్ధి

- ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డీపో మేనేజర్ అశోక్‌రాజు

ఇబ్రహీంపట్నం: ఆర్టీసీ ఆదాయం పెంచేందుకు సిబ్బంది కృషి ఎంతో ముఖ్యమని ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ అశోక్‌రాజు అన్నారు. 100 రోజుల ఆర్టీసీ గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్‌లో భాగంగా మంగళవారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో కార్మికులు, సిబ్బందితో గేట్ మీటింగ్‌ను నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగులందరూ 'అభి నహీ తో కబీ నహీ బస్ భరో' అనే నినాదంతో మన డిపోకు అధిక ఈపీకే తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ చేపట్టుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రయాణికుల్లోకి తీసుకెళ్లి ఆదాయం పెరిగేలా కృషిచేయాలన్నారు. ఈనెల 15 నుంచి జనవరి 22 వరకు 100 రోజుల పాటు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు సర్వీసులు నడుపుతుందన్నారు.

దసరాకు బంపర్ ఆఫర్...

దసరా పర్వదినాన్ని పురస్కరించుకోని బుధవారం నుంచి ఈనెల 30వ తేదీ వరకు ఆర్టీసీ బంపర్ ఆఫర్ ప్రకటించిందని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు రీజియన్‌కు ఐదుగురు చొప్పున మహిళలను, పురుషులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.9,900 నగదు బహుమతిని ఇవ్వనున్నట్లు తెలిపారు. బస్సుల్లో ప్రయాణించిన టికెట్‌పై ప్రయాణికుని పేరు, ఫోన్ నంబర్ రాసి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లో వేయాలన్నారు. పురుషులకు, స్త్రీలకు వేర్వేరుగా బాక్స్‌లుంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఆర్టీసీ కార్మికులతో మాట్లాడుతున్న డీఎం అశోక్‌రాజు

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- బూత్ కమిటీలకు దిశానిర్దేశం



మంచాల: ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

మంచాల: గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం మంచాల మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ మండల స్థాయి బూత్ కమిటీల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా ప్రజాసేవే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం జరుగుతుందన్నారు. గతంలో రోడ్లు బాగాలేక, రవాణా సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురయ్యేవారని తెలిపారు. నేడు ప్రతి తండాకు తారు రోడ్డు, రవాణా సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగార్థులకు ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహించామని తెలిపారు. మా దగ్గర శిక్షణ పొందిన అభ్యర్థులు సుమారు 1200 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు(పోలీసు, ఇతర) సాధించారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి తీగల కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, ఎంపీపీ నర్మద, పీఏసీఎస్ చైర్మన్ పుల్లారెడ్డి, వైస్ చైర్మన్ యాదయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆరుట్ల, నోములకు చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేశారు.

బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం..

ఆమనగల్లు: బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీ లక్ష్మి గార్డెన్స్‌లో మంగళవారం మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్ అధ్యక్షతన మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గుర్రంగుట్ట కాలనీకి చెందిన పలువురు బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ గిరియాదవ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్జున్ రావ్, నాయకులు నిరంజన్‌గౌడ్, కేశవులు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.